# పడవ నడపవోయి పూల పడవ నడపవోయి

డాక్టర్ సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో
(with special thanks to Smt Radha Akkayya)

పడవ నడపవోయి పూల పడవ నడపవోయి
పడవ నడపవోయి పూల పడవ నడపవోయి
చుట్టిన తెరచాప నెత్తి గట్టిగ చుక్కాని పట్టి
ఒరగనీకా సురగనీకా తరగలపై తేలిపోవ
పడవ నడపవోయి పూల పడవ నడపవోయి

చక్కని రాయంచ నంచు, చుక్కల తళుకెంచు కొంచు
మిన్ను మన్ను కలుపుచున్న కన్నులలో సాగునంట
ఊరుదాటీ యేరు దాటీ కడలి నాల్గు కడలు దాటీ
చీకు చింత లేని వింత లోకానికి చేరునంట
పడవ నడపవోయి పూల పడవ నడపవోయి



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com